క్లుప్తంగా

వలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శం



వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు

సోంపేట: ప్రజలకు గ్రామవలంటీర్లు అందిస్తున్న సేవలు దేశానికే ఆదర్శమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. బెంకిలి, జింకిభద్ర సచివాలయాల పరిధిలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లను దుశ్శాలువలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీరు వ్యవస్థ ఏర్పాటు చేయడంతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందన్నారు. వలంటీర్లు వారి పరిధిలోని అర్హులైనవారందరికీ పథకాలు అందజేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. గ్రామ సర్పంచ్‌లు తామాడ పద్మావతి, పిరియా దేవిక, పార్టీ నాయకులు సాహుకారి జానీ, తట్ట షణ్ముఖరావు, బత్తుల శంకరరావు, అనంత్ పెద్దకోట పాల్గొన్నారు.

సొండిపూడిలో 'మేము సైతం- మాపిల్లల కోసం'



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

మందస: సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో 'మేము సైతం-మా పిల్లల కోసం' అనే కార్యక్రమాన్ని ఆదివారం ఉపాధ్యాయులు నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకి వెళ్లి, వారు ఎలా చదువుతున్నారు.. పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకున్నారు. గోవిందపురం, బాలాజీపురం, సొండిపూడి, మూలిపాడు గ్రామాల్లో పర్యటించి, విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు. ప్రణాళికాబద్ధంగా చదవాలని, ఉజ్వల భవిష్యత్ లక్ష్యంగా చదివితే మంచి మార్కులు సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.అప్పారావు, ఉపాధ్యాయులు నగిరి కరుణాకర్, ఎస్.విజయ్‌కుమార్, కె.వెంకటరమణ, వై.తులసీదాసు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న దేవదాస్ రెడ్డి

కంచిలి: మండలంలోని ఎ.ఎస్.పల్లి-బురదపాడు రహదారి హెత్తా చెరువు సమీపంలో జరుగుతున్న బ్రిడ్జి పనులను ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. పనులు సక్రమంగా నిర్వహించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రజల రాక పోకలకు ఇబ్బందులు తొలగుతాయన్నారు. పరిశీలనలో పురుషోత్తపురం సర్పంచ్ తులసీ మోహన్‌రెడ్డి ఉన్నారు.

బొడ్డేపల్లి కుటుంబానికి మంత్రి పరామర్శ



పరామర్శలో మంత్రి అప్పలరాజు తదితరులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పురుషోత్తపురంలో నివాసం ఉంటున్న పంచాయతీ కార్యదర్శి బొడ్డేపల్లి సుదర్శన్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. దీంతో అతని కుటుంబ సభ్యులు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదివారం పరామర్శించారు. సుదర్శన్ భార్య.. టెక్కలి జిల్లా ఆస్పత్రిలో హెడ్‌నర్సుగా పనిచేస్తున్న నీలవేణిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బలడల బల్లయ్య నాయుడు, స్థానిక నాయకులు సప్ప మన్మథరావు, మార్పు కూర్మారావు, గార రాజారావు, బోనెల గణపతి ఉన్నారు.

కొత్తమ్మతల్లి ఆలయం సందర్శన



కొత్తమ్మతల్లికి పూజలు చేస్తున్న ప్రసాద్ పట్నాయక్

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయాన్ని శ్రీకాకుళం దేవదాయశాఖ అసిస్టెంటు కమిషనర్ బి.ఆర్.వి.వి.ప్రసాద్‌పట్నాయక్ ఆదివారం సందర్శించారు. ఇటీవల జరిగిన అభివృద్ధి పనుల వివరాలను ఈవో వి.రాధాకృష్ణను అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవి దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు కలగకుండా విశ్రాంతి గదులు సిద్ధం చేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంతకు ముందు కొత్తమ్మతల్లిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.

అమ్మ ఒడి.. కొత్త ఒరవడి

- పేదింటి పిల్లల చదువులకు ఆర్థిక చేయూత
- ఏటా తల్లుల ఖాతాల్లో రూ. 15 వేలు జమ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మక పథకం జగనన్న అమ్మఒడి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కారాదన్న మహాసంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. చదువుకునే ప్రతి విద్యార్థి తల్లిని లబ్ధిదారుగా చేస్తూ ప్రభుత్వం ఏటా రూ. 15 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు ఈ పథకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఏటా నగదు చెల్లిస్తోంది. పేదింటి పిల్లల చదువుకు ఈ మొత్తం చేయూత నిస్తుండడంతో తల్లిదండ్రుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

–కంచిలి



మకరం సరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థు

కంచిలి మండలంలో జగనన్న అమ్మ ఒడి లబ్ధిదారుల వివరాలు	
గ్రామ సచివాలయాలు	22
గ్రామ పంచాయతీలు	31
పాఠశాలలు	105
మొత్తం విద్యార్థులు	6,753 మంది
నాలుగేళ్లలో లబ్ధిపొందిన మొత్తం	రూ. 31,33,67,940

అమ్మ ఒడితో స్వాంతన



తల్లి జొటియా తులసితో బిడ్డ చరణ్, జడ్పీ ఉన్నత పాఠశాల, మకరాంపురం, కంచిలి మండలం

నా పేరు జొటియా తులసి. నా బిడ్డ పేరు చరణ్.. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. మాది పేద కుటుంబం. పిల్లల్ని చదివించాలంటే మాకు తలకు మించిన భారం. భార్యభర్తలం రోజు కూలీకి వెళితేగాని ఇల్లు గడవదు. అటువంటి పిల్లలకు ఇంత చక్కగా చదివిస్తున్నామంటే దానికి కారణం ముఖ్యమంత్రి జగనన్నే కారణం. మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నా బిడ్డకు పుస్తకాలతోపాటు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య బోధించడంతో సంతోషంగా ఉంది. మా వంటి పేదవర్గానికి ఆర్థిక చేయూత కల్పించడానికి ఏడాదికి రూ. 15 వేలు చొప్పున అమ్మఒడి పథకాన్ని ఇస్తూ ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం.

సీఎంకు జగన్‌కు రుణపడి ఉంటా



తల్లి తమరాల స్వర్ణతో బిడ్డ మోక్ష ప్రియ, జడ్పీ ఉన్నత పాఠశాల, మకరాంపురం, కంచిలి మండలం.

నా పేరు తమరాల స్వర్ణ. నా బిడ్డ పేరు మోక్ష ప్రియ. మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. పేద వర్గానికి చెందిన మాకు జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత కల్గిస్తున్నందుకు ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటాం. నా బిడ్డకు నాణ్యమైన చదువుతోపాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, జగనన్న గోరుముద్ద ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన, పాఠశాల పరిసరాలు ఇక్కడ ఉన్నాయి. దీని ద్వారా మాకు సంతృప్తికరంగా ఉంది.

సీఎం జగన్ హయాంలో గ్రామాలు అభివృద్ధి



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న నిమ్మన దాస్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. జింకిభద్ర సచివాలయం పరిధిలోని కాపువీధిలో రూ. రెండు లక్షలు మండల పరిషత్ నిధులు, గ్రామస్తులు సహకారంతో నిర్మాణం చేపట్టిన సామాజిక భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయం పరిధిలో సుమారు రూ. రెండు కోట్లతో వివిధ అభివృద్ధి పనులను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టినట్టు వివరించారు. దీనికి అదనంగా జింకిభద్ర లేఔట్‌లో 120 మందికి స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జింకిభద్ర, బెంకిలి సర్పంచ్‌లు తామాడ పద్మావతి, పిరియా దేవిక, ఉపసర్పంచ్ సాహుకారి జానీ, పార్టీ నాయకులు పెద్ద కోట అనంత్, పోలక బాబూరావు, పోకల వెంకటరావు, తట్ట షణ్ముఖరావు, బత్తుల శంకరరావు, కొల్ల సీతయ్య, తూపిల్లి ప్రసాద్ ఉన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు సూర్యారావు

మందస: త్వరలో జరగనున్న ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి అన్నారు. మూలిపాడు గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు పేదలు, పెత్తందార్లకు మధ్య జరిగే పోటీ అన్నారు. కుయుక్తులు, కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు వంచన మొదలెట్టారన్నారు. చిన్న పామును కూడా పెద్ద కర్రతో అంతమొందించాలన్న సామెతను నాయకులు, కార్యకర్తలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లో మనోధైర్యాన్ని వీడనాడకూడదన్నారు. ఒకరిద్దరికి ప్రలోభాలతో టీడీపీలో చేర్చుకుని, ఎక్కువ కుటుంబాలు చేరాయని ప్రకటించుకుని మోసం చేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు చేసిన మేలు ప్రజలకు వివరించాలన్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా పథకాల నిధులు వెళ్లడంతో కొంతమందికి ఆయా పథకాల లక్ష్యాలు తెలియడంలేదని, ఇంటింటికీ వెళ్లి.. వివరించాలన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మందస మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, బుడారిసింగి సర్పంచ్ సురేష్‌కుమార్‌పాణిగ్రాహి, పార్టీ నాయకులు దద్ద కిరణ్‌కుమార్, బొందల ధనుంజయనామకరణం, తెలుకుల డొంబురు, గుసిరి నాగేశ్వరరావు, దట్టి కోదండరావు, పిట్ట భీమారావు, కలిగాన ప్రశాంత్, తెలుకుల కృష్ణారావు ఉన్నారు.

27న ఉచిత మెగా వైద్య శిబిరం

మందస: మండలంలోని ఉద్దాన ప్రాంతమైన నారాయణపురంలో ఈ నెల 27వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొర్ల కన్నారావు చెప్పారు. శ్రీబైకలపోలమ్మతల్లి యువజన సేవాసంఘం సహకారంతో గ్రంథాలయం ప్రాంగణంలో ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు. జెమ్స్ వైద్యులు పాల్గొనే శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నిసార్లు టీడీపీ కండువా వేస్తారు?



12వ తేదీన అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన పెద్ద కొరిపివేట గ్రామస్తులు



25వ తేదీన ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు సమక్షంలో చేరిన అదే గ్రామానికి చెందిన వారు

సంతబొమ్మాళి: వేసిన వారికే మళ్లీ ఎన్నిసార్లు టీడీపీ కండువా వేసి పార్టీలోకి అచ్చెన్నాయుడు ఆహ్వానిస్తారని ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు ప్రశ్నించారు. అచ్చెన్నాయుడు తీరుపై మండిపడ్డారు. ఆదివారం వీరు సంతబొమ్మాళిలో విలేకర్లతో మాట్లాడారు. ఉమిలాడ పంచాయతీ పెద్దకొరివిపేటకు చెందిన పలువురికి పలుమార్లు టీడీపీ కండువాలు వేసి పార్టీలో చేరినట్టు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల్లో తిరిగి వారి మన్ననలను పొందాలని, అంతేగాని పబ్లిసిటీ కోసం టీడీపీ కార్యకర్తలకే పలుమార్లు కండువాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. దీన్ని ప్రజలందరూ గమనిస్తున్నారన్నరు. ఈసారి అచ్చెన్నాయుడుకు ప్రజలే బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈనెల 12వ తేదీన కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవనంలో కండువాలు వేసిన టీడీపీ కార్యకర్తలకే మళ్లీ ఈనెల 25వ తేదీన అచ్చెన్నాయుడుతో పాటు ఎంపీ రామ్మోహన్‌నాయుడు పార్టీ కండువాలు వేయడం సిగ్గు అనిపించడం లేదా అంటూ మండి పడ్డారు. సొంత పార్టీ కార్యకర్తలకే కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చారంటూ పబ్లిసిటీ చేసుకోవడం దారుణమని అన్నారు.

యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా రాజ్‌కుమార్

టెక్కలి: బీజేపీ యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా టెక్కలికి చెందిన దూపాన రాజ్‌కుమార్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ నాయకులు ఎ.రవిబాబ్జీ, ఎస్.లక్ష్మీనారాయణ, బి.ఉమామహేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.


వైఎస్సార్‌సీపీ పాలనలోనే ఆస్పత్రుల అభివృద్ధి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ దేవదాస్ రెడ్డి

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆస్పత్రులు అభివృద్ధి చెందాయని ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి అన్నారు. ఎం.ఎస్.పల్లి పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న ల్యాబ్, అదనపు గదులకు ఆదివారం భూమి పూజ నిర్వహించి పునాది పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాడు-నేడు పథకంతో ప్రభుత్వ ఆస్పత్రులకు మహర్దశ పట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొనపల సురేష్, పలువురు నాయకులు ఉన్నారు.

శిల్పకళా కళాకారుడికి సత్కారం



ఏసుబాబును సన్మానిస్తున్న గ్రామస్తులు

కవిటి: ముత్యాలపేటలో ఇటీవల ప్రతిష్ఠించిన అమృతవర్షిణీ సమేత మృత్యుంజయేశ్వర స్వామి, మోక్షసీతారామస్వామి ఆలయాలతో పాటు గణపతి, కుమారస్వామి, షిర్డీసాయి, అయ్యప్పస్వామి ఆలయాల్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శిల్పకళాకారుడు ఏసు బాబు సేవలు ప్రశంసనీయమైనవని వక్తలు అన్నారు. ఆదివారం ముత్యాలపేటలో ఆలయాల సముదాయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏసుబాబుకు ఘనంగా పౌరసన్మానం నిర్వహించారు. నిర్మాణాన్ని ప్రారంభించిన అనతికాలంలోనే అన్ని ఆలయాల్ని సకాలంలో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన ఏసుబాబు బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వారి బృందానికి దుశ్శాలువలతో సత్కరించి జ్ఞాపికల్ని అందజేశారు.

రహదారి పనుల పరిశీలన

నందిగాం: పెద్దతామరాపల్లి నుంచి కల్లాడ వరకు రూ.3.30 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆదివారం పరిశీలించారు. నాణ్యత లోపించకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. పరిశీలనలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, అంబోడి విష్ణు, కణతి నారాయణమూర్తి ఉన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం..విజయాన్నిసాధిద్దాం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 299 పోలింగ్ కేంద్రాల పరిధిలోని పోలింగ్ బూత్ కన్వీనర్లతో కంచిలిలో ఆదివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతీ ఇంటికి జరిగిన మేలును వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేవరకు నిరంతరం శ్రమిద్దామన్నారు. 299 పోలింగ్ బూతుల్లో ఒక్కో బూత్‌కు కన్వీనర్, ముగ్గురు కో-కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు. కన్వీనర్ల విధులు గురించి అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. ఈ ఐదు సంవత్సరాల పాలన స్వర్ణయుగంలా గడిచిందన్నారు. ప్రతీ పేదవాడు ఆర్థికంగా బలోపేతం కావడానికి ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలు ఆసరగా నిలిచాయన్నారు. అందరం కలిసికట్టుగా నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సమావేశంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చింతాడ రవికుమార్, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం ఎంపీపీలు పైల దేవదాస్ రెడ్డి, నిమ్మన దాస్, బోర పుష్ప, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జి రాంపత్తిని చిట్టిబాబు, నాలుగు మండలాల పార్టీ నాయకులు కడియాల ప్రకాష్,శిలగాన భాస్కరరావు, వజ్జ మృత్యుంజయం, పాతిర్ల రాజశేఖర్, కారింగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, బలివాడ ప్రకాష్‌రావు, బుద్దాన శ్రీకృష్ణ, కొనపల సురేష్, జల్లు యుగంధర్, ఆసి పురుషోత్తంరెడ్డి, సాలిన ఢిల్లీరావు, పీఎం తిలక్, లడ్డు కేసుపాత్రో, గుమ్మిడి రాందాస్, రౌతు విశ్వనాథం, పూడి నేతాజి, దున్న గురుమూర్తి, ప్రత్తి అన్వేష్, బతలక మోహనరావు పాల్గొన్నారు.

విప్లవ వీరనారి జయమ్మకు ఘనంగా నివాళులు



ర్యాలీలో ప్రజా సంఘాల నాయకులు

పలాస: మండలంలోని లొత్తూరు గిరిజన గ్రామంలోవిప్లవ వీరనారి పోతనపల్లి జయమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు విప్లవ జోహార్లు అర్పించారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు వంకల మాధవరావు మాట్లాడుతూ.. జిల్లా గిరిజన రైతాంగ పోరాటంలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వీర వనిత జయమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని శపథం చేశారు. ముందుగా గ్రామంలో అరుణపతాకాలతో ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సవర బంగ్లా, బైరి కూర్మారావు, జుత్తు వీరాస్వామి, ఎం.వినోద్, సార్ర రామారావు, కిక్కర రామారావు, సోమేశ్వరరావు ఉన్నారు.

వాసుదేవుని బ్రహ్మోత్సవాలకు చిన్నజీయర్‌స్వామికి ఆహ్వానం



చిన్నజీయర్‌స్వామికి ఆహ్వానపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

మందస: మందస పట్టణంలోని శ్రీవాసుదేవస్వామి 15వ బ్రహ్మోత్సవాలు ఈ నెల 28 నుంచి మార్చి ఐదో తేదీ వరకు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ శ్రీత్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామితో పాటు ఆయన ప్రధాన శిష్యులు శ్రీత్రిదండి అహోబిలరామానుజ జీయర్‌స్వామిని వేదపండితులు ఆహ్వానం పలికారు. హైదరాబాద్‌లో ఉన్న స్వామిని కలిసి ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. కమిటీ ప్రతినిధుల ఆహ్వానానికి స్వాములిద్దరూ సానుకూలంగా స్పందించి, తప్పక వస్తామని చెప్పినట్టు కమిటీ సభ్యులు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శానాపతి కిశోర్‌కుమార్, జామి ప్రసాదరావు, కరతల తిరుపతిరావు, జల్లు కాశీచరణ్, రఘుపతిరావు, మల్లేశ్వరరావు ఉన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు



కోటబొమ్మాళి హైస్కూల్ కేంద్రం వద్ద అభ్యర్థులను తణిఖీ చేస్తూ లోనికి అనుమతిస్తున్న ఎస్సై మహమ్మద్‌అలి

టెక్కలి: టెక్కలి పట్టణంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్- 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్‌సీఎం, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, విశ్వజ్యోతి జూనియర్ కళాశాల తదితర ఏడు కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణ చేశారు. సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలోని ఐదు కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. స్థానిక హైస్కూల్‌లో రెండు, వంశధార జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, విక్టరీ కాలేజీలో ఒక్కో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో మొత్తం 288 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవ్వగా.. 64 మంది గైర్హాజరయ్యారు. టెక్కలిట్రైనీ డీఎస్పీ రాజా, స్థానిక ఎస్ఐ మహమ్మద్ అలి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చే సారు. అభ్యర్థుల గుర్తింపుకార్డులను పరిశీలించి కేంద్రాల్లోకి అనుమతించారు. ఎంఈవో 1, 2 ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్ పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శించారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



కొండల ప్రాంతంలో పర్యటిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు

నందిగాం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. పెద్దతామరాపల్లి, నౌగాం, కల్లాడ, దిమ్మిడిజోల, హర్షబడ, రథజనబొడ్డపాడు గ్రామాల్లో నాయకులతో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతూ పథకాలు నేరుగా వారి ఖాతాలకు జమ చేస్తుండటంతో ప్రజలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే సీఎం కావాలిని కోరుకుంటున్నారని తెలిపారు. టెక్కలి అసెంబ్లీ, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల అభ్యర్థులకు భారీ మెజార్టీ వచ్చేలా చూడాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జద్యాడ జయరాం, వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, అంబోడి విష్ణు, కణితి నారాయణమూర్తి, బార్నన బాలకృష్ణ, తమిరె దేవేంద్ర, మడపాల తిరుపతిరావు, మడపాల సంజీవరావు, బొడ్డపాటి తిరుపతిరావు, నందిగాం మహేష్, కొల్లి శ్రీరాములు, పుష్పాసత్యం, టి.రామారావు ఉన్నారు.

సంక్షిప్తంగా...

ఘనంగా మెహెర్‌బాబా జయంతి వేడుకలు



మెహెర్‌బాబా జన్మదిన వేడుకల్లో భక్తులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ గాంధీనగర్‌లో అవతార్ మెహెర్ బాబా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, మధ్యాహ్నం అన్న ప్రసాదసేవలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేక అతిథిగా హాజరైన మెహెర్‌బాబా సోదరుడు ఆనంద్‌కుమార్ స్వామివారి సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ కేంద్ర అధ్యక్షుడు నెమలిపురి తేజ, కె.రమేష్, సభ్యులు సుకన్య, దుర్గారావు, చక్రవర్తి, శంకర్, దున్న గురుమూర్తి, కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సంఘ కార్యదర్శికి సత్కారం

కాశీబుగ్గ: పలాస విద్యుత్ డివిజన్ ఉద్యోగుల కార్యదర్శిగా స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న లైన్‌ఇన్‌స్పెక్టర్ గార రాజారావు ఎన్నికయ్యారు. దీంతో ఆయన్ని పలాస ఈఆర్‌వో కార్యాలయంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బడగల బల్లయ్యానాయుడు, ఉద్యోగులు సత్కరించారు.

ఎదుటివారితో మాట్లాడే విధానంపై శిక్షణ

ఇచ్ఛాపురం: సమాజంలో ఎదుటి వారితో ఎలా మాట్లాడాలో అనే విషయంపై స్థానిక స్వచ్ఛందసంస్థ జేసీఐ అధ్యక్షుడు టి.షణ్ముఖరావు అధ్యక్షతన యువకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ జోన్ ట్రైనర్ వి.రాజేష్ మాట్లాడే తీరుపై అవగాహన కల్పించడంతోపాటు సలహాలు, సూచనలు అందించారు.